విచ్ఛిన్నకర శక్తుల పెరుగుదల

దేశం నేడెదుర్కొంటున్న అత్యంత ప్రధాన సమస్య

దేశంలో అన్నిరంగాలలోను కుల విభేదాలు, విద్వేషాలు ప్రవేశిస్తున్నాయి లౌకిక రాజ్యాంగ మూల సూత్రాలు బహిరంగంగా ఉలంఘించ బడుతున్నాయి మత విద్వేషం రెచ్చగొట్టే సంస్థలు తలఎత్తుతున్నాయి వైవిధ్యంలో ఐక్యత అనే సూత్రానికి బదులు, ఐక్యత పేరుతో వైవిధ్యాన్ని ఏమాత్రం సహించని శక్తులు, వైవిధ్యానికి బదులు వేర్పాటు ధోరణి ప్రోత్సహించే శక్తులు తల ఎత్తుతున్నాయి

ఈ విచ్ఛిన్నకర శక్తులను ఓడించి జాతీయైక్యతను నిర్మించటం నేడత్యవసరమని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్ ఈ వ్యాసంలో వివరించారు

మన దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, గడచిన ఈ 15 సంవత్సరాలలో, దేశభక్తులంతా గర్వించదగిన విధంగా అనేక ఉన్నత కార్యాలను సాధించడం జరిగింది

మనజాతిని పారతంత్ర్య బంధాలలో వుంచిన విదేశ పరిపాలన నుండి స్వాతంత్ర్యం సంపాదించుకున్న తరువాత మనం, మన దేశ రాజకీయ స్వాతంత్ర్యాన్ని సమైక్యపరచి బలపర్చుకొనే మొదలు పెట్టాము మొత్తం ప్రపంచంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, శాంతి లక్ష్యాలకొరకు సాగుతున్న పోరాటానికి దారి చూపిచేలాగా ఈ కృషిలో మన పాత్ర పాటుబడుతున్నాము

కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకొన్న ఇతర తటస్థరాజ్యాలతో కూటు మనం గూడా, ఏ అగ్రరాజ్యానికి అనుబంధంగాని ఒక రాజకీయ విధానాన్ని అనుసరించుకూ వచ్చాము యుద్ధము, శాంతి, బలంపై గ్రంథారవిధాలు, స్వాతంత్ర్యము బడుగుదేశాల అభివృద్ధి, పాంథిక అభివృద్ధి మొదలుగా గల అన్ని ముఖ్య సమస్యలపైన ప్రపంచ మంతటా శాంతి స్వేచ్ఛలకొరకు పాటు బడేవారి హర్షామోదాలకు యోగ్యమయిన ఒక విశిష్టమయిన నిర్మాణాత్మక విధానాన్ని మనం ఇంతవరకు అవలంబించాము ఇప్పుడూ అవలంబించుకున్నాము.

అంతర్జాతీయ సంబంధాలలో మనం అవలంబించిన ఈ విధాన ఫలితంగా మన దేశ స్వాతంత్ర్యాన్ని, జాతీయ సార్వభౌమాధికారాన్ని మరింత దృఢపర్చుకొనేందుకు వీలు కలిగింది

ఈ విధాన ఫలితంగానే రాజకీయ రంగంలో, మన దేశంలో మిగిలిపోయిన స్థాపన సాధ్యమయి వుండేది కాదు

పారిశ్రామికీకరణకు సంబంధించిన ఈ ప్రారంభచర్యలు, వాటితో బాటు హైడ్రో ఎలక్ట్రిక్ శక్తి అభివృద్ధి, వ్యవసాయంలో అనుసరించిన పద్ధతులు ప్రవేశపెట్టడం, విద్య, ఇతర సాంఘిక కార్యక్రమాల విస్తృతీకరణ - ఇవన్నీ మన దేశాన్ని కనీస అభివృద్ధి పథంలో ప్రవేశపెట్టాయి.

ఇవి అన్నీ, ఇంకా ఇతర రకాల గత 15 సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి మనకు నిస్సందేహంగా సంతృప్తి కలిగించే విధంగా వున్నాయి.

విదేశీ పరిపాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కొరకు మన జరిపిన పోరాటంలో విడదీయరాని భాగాలుగా ఏర్పడిపోయాయి.

అస్పృశ్యతా వ్యతిరేక పోరాటం, దేవాలయాల ప్రవేశంకొరకు సత్యాగ్రహాలు, వివిధకులాలమధ్య భోజనాలు వివాహాల ఉద్యమం, అణచబడ్డ కులాల సాంఘిక సాంస్కృతిక అభివృద్ధికి నిర్మాణాత్మక కార్యక్రమం ఇవి అన్నీ మన స్వాతంత్ర్య పోరాటంలో భాగాలుగానే కొనసాగాయి

చారిత్రకంగా మనజాతికి వారసత్వంగా లభించిన మరొక దుష్టశక్తి మత వైరుధ్యాలు వివిధ మతాలమధ్య కులాలమధ్య సఖ్యత, సహృద్భావాలను వెల్లడించే ఘటనలు మన జాతి చరిత్రలో అనేకంగా వున్నప్పటికీ, వాస్తవమేమంటే వివిధమత వర్గాల మధ్య, ముఖ్యంగా హిందూ-ముస్లింల మధ్య, సిక్కు-ముస్లింలమధ్య సాగిన ఘోరమైన వైరుధ్యాల విషవాతావరణం మన చరిత్ర వెల్లడించుకూ నే వున్నది.

మతవైషమ్యాలు

ఇతర మతస్థులను ప్లేచ్ఛులనో, కాఫర్‌లనో నీచంగా భావించమని కేతాబ్‌లు మతులు బోధిస్తూ నే వున్నాయి. తమ మతంమీద, తమ తమ ఆలయాలమీద, పర మతస్థులు ఏ విధంగా దాడులు జరిపారో, వాటిని వారి వారి పూర్వీకులు ఎంత వీరోచితంగా ఎదుర్కొన్నారో, - ఏయే త్యాగాలు చేశారో కథలుగా చెప్పి అన్ని మతస్థులవారు తమ యువకులలో నిరపకిస్తున్న వివిధ భావాలు, వివిధ సాంప్రదాయాలు కలవారు విస్తృత చెంది ఒక సమైక్యజాతిగా ఏర్పడకపోవడం.

ప్రాంతీయ అసమానతలు

అనేక శతాబ్దాలుగా అభివృద్ధి చెందిన ఈ దేశ చరిత్ర భారతదేశమంతా ఒకటే అన్న భావాన్ని పెంపొందించిందన్నమాట వాస్తవం అలాగే, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, వివిధ భాషలు, సంస్కృతులు గలవారి మధ్య విస్తృత బంధాన్ని దృఢతరం చేశాన్నమాటగూడా వాస్తవం

అసలు వాస్తవమేమంటే, భారతీయ ప్రజల విస్తృత విస్తృతితో బాటు, వారి భావాలోను, సాహిత్యంలోను, కళలలోను, సాంస్కృతికమయిన యితర రంగాలలోను పెద్ద వైవిధ్యంగూడా వున్నది ప్రతిభావ, ప్రతిసాంస్కృతిక విభాగం మొత్తం భారతజాతికి చెందిన కొన్ని మూల దృక్పథాలపై ఆధారపడి ఉంది కాని అంగరికి చెందిన కొన్ని సర్వ సామాన్య లక్షణాలున్నంతమాత్రాన ఏ విభాగానికి ఆ విభాగానికి ప్రత్యేక వ్యక్తిత్వంలేదని అనుకోరాదు

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం ఈ వైవిధ్యంలోని విస్తృతను గుర్తించి, దాని ప్రాతిపదికపై విదేశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని సాగించింది. భారతీయులంతా అన్నివిధాలా ఒక్కటే నన్న భావం అంగీకరించబడలేదు అట్లాగే ఏ విభాగానికి ఆ విభాగమేనన్న వేర్పాటు ధోరణినికూడా వ్యతిరేకించటం జరిగింది

వైవిధ్యంలోని విస్తృతను గుర్తించడం వలనే భారతదేశానికి ఒక ఫెడరల్ రాజ్యాంగం కావాలన్న భావం ఏర్పడింది. ఇందులకు కేంద్ర అధికారాలు, రాష్ట్ర అధికారాలు స్పష్టంగా నిర్వచించబడి వుంటాయి ఈ ఫెడరేషన్‌లోని భాగాలు భాష, సంస్కృతుల విస్తృతపై ఆధారపడి ఏర్పడతాయి

ఈ ఫెడరేషన్‌లో భాగాల స్వపరిపాలనాధికారానికి ఎంతటి ప్రాముఖ్యం వున్నదో, అంతటి ప్రాముఖ్యం కేంద్రప్రభుత్వానికి అన్నిటికీ సమీకరించి సమన్వయం పరచడానికి యివ్వబడింది. ఈ ఫెడరేషన్‌లోని భాగాల భాషలు ఆ భాగాల పరిపాలనా భాషగాను, విద్యాబోధన భాషగాను వుండాలని, అఖిలభారత భాష, రాష్ట్రభాషగా, హిందీవుండి మొత్తం జాతిని ప్రోత్సాహపరిచే విధంగా రూపొందాలని భావించబడింది

కులరాహిత్యం, లౌకికతత్వం, రాష్ట్రాల స్వపరిపాలనాధికారం, వైవిధ్యం ని విస్తృత - ఈ ఆదర్శాలు సామ్రాజ్యవ్యతిరేక పోరాటానికి ప్రాతిపదికలుగా ఏర్పడ్డాయి వాటి ఫలితంగానే బ్రిటిష్‌వారు భారతదేశం మీద తమ రాజ్యాధికారాన్ని వదలి వేసి వెళ్ళిపోయారు

విదేశ పరిపాలనలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మన జాతి అనునాతన అభివృద్ధి పథం లో పయనించడానికి అటంకమైన కొన్ని దుస్సాంప్రదాయాలను విడిచిపెట్టు కొనడం చాలా ముఖ్యమైనదిగా గమనించాలి

కాని స్వాతంత్ర్య పోరాటంలో నిర్మించుకొన్న సత్సాంప్రదాయాలు విడిచిపెట్టే వేయబడుతున్నాయి. స్వాతంత్ర్యానికి పూర్వం కష్టపడి నిర్మించుకున్న విస్తృత బంధాలు నేడు చురుకనేసేయబడుతున్నాయి

నేటి ధోరణులు

కులరహిత సమాజాన్ని నిర్మించడానికి బదులు మనం నేడు మన మధ్య పూర్తిగా కులప్రాతిపదికన సమాజంలో ఆచారం ఉన్నాం కులతత్వ ప్రవృత్తియేరాని రంగాలలోగూడా కులతత్వం, వైషమ్యాలు, విరోధాలు,

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ ఐ. యం. యస్. నంబూద్రిపాద్

విశాలాంధ్ర

జంట రోదసీయాత్రికులు పొపోవిచ్, నికొలయేవ్‌లు

శిక్షణ పూర్తి అయినసందర్భంలో చిత్రం

చంద్రునిలో కాంతిశిలలు సంభవం!

మాస్కో, ఆగస్టు 16

చంద్రునిలో వాతావరణం ఎంత మాత్రంలేదనీ, ఇంతవరకు భూమిమీద ఉన్నవాటికి తెలియని లక్షణాలుగల శిలలు అక్కడ ఉన్నవనీ, అందులో కొన్ని శిలలు కాంతిని విరజిమ్మే శిలలుకూడా ఉండడం సంభవమనీ, చంద్రుని ఉపరితలాన్ని అనేక సంవత్సరాలుగా పరిశోధించుతున్న సోవియట్ శాస్త్రజ్ఞుడు ఎడమిషియన్ నికొలయేవ్ బరాబషోవ్ 'ఇజ్వెస్టియా'లో ఒక వ్యాసంలో తెలియజేశారు. అంతరిక్షంలో నుండి చంద్రుని పరిశీలించడం ద్వారా చంద్రుని రహస్యాలు అనేకం బయల్పడేరోజు దగ్గరకు వచ్చిందని ఆయన అన్నారు.

రోదసిలో నివాస యోగ్యమైన మజిలీ కేంద్రాలు

సంభవమని రష్యా శాస్త్రజ్ఞుల వ్యూహ

మాస్కో, ఆగస్టు 17

ఇతర గ్రహాలకు రోదసియాత్రా సంపర్కంలో మధ్యలో నివాసయోగ్యమయినమజిలీ కేంద్రాలుగా ఉపయోగపడగల కృత్రిమ ఉపగ్రహాలను ఏర్పాటు చేయడం సంభవమనిపిస్తున్నదని సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్త లియోనిడ్ సెడోవ్, 'ప్రావ్దా'లో ఒక వ్యాసం రాస్తూ తెలిపారని, 'టాస్' ప్రకటించింది.

పెద్ద పెద్ద రోదసీనౌకలను సోవియట్ రోదసి నౌకానికులు, సౌకుటుంబంగా ఇతరగ్రహాలకు మన పుడవెళ్ళే రోజు దగ్గరపడుతున్నదని అయన రాశారు.

"ఈ ప్రయాణాల సందర్భంలో అవసరమయే మజిలీ కేంద్రాలుగా ఉపయోగపడే కృత్రిమ ఉపగ్రహాల సమస్య పరిస్థితి ఇప్పుడు మారింది అసాధారణమయిన కొత్త అవకాశాలను కలిగించే ఈ మజిలీ కేంద్రాలను వివిధ నిపుణులు వాటిలోవుండే పని చేసుకోవలిసేందుకు నివాస యోగ్యాలుగా చేయడం సంభవమవుతుంది" నని అయన రాశారు

సోవియట్ రోదసీ యాత్రికులు పెద్ద అంతరిక్షనౌకలను నడుపుకుంటూ కూడా కుటుంబానికి చెందిన ఇతర గ్రహాలకు పయనంచేసే రోజు దగ్గరపడుతున్నదని సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్త లియోనిడ్ సెడోవ్ నేడన్నారు.

"మానవుల సుఖశాంతుల వృద్ధికి సమస్య పరిష్కారం కలుగుతుంది కనుక సమాజంలో ఆసక్తిగల అనున్నాం కులతత్వ ప్రవృత్తియేరాని రంగాలలోగూడా కులతత్వం, వైషమ్యాలు, విరోధాలు,

(మిగతా 6 వ పేజీలో)

హైదరాబాద్‌లో జరుగుతున్న కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితిసమావేశదృశ్యాలు

కమ్యూనిస్టుపార్టీ స్థాపకులైన శ్రీయుతులు డాంగే, ఘాటే, ముజఫర్ అహమ్మద్‌లు హైదరాబాద్‌లో జరుగుతున్న పార్టీ జాతీయ సమితి సమావేశం సందర్భంలో చర్చించుకొంటున్న దృశ్యం.



హైదరాబాద్‌లో కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశాన్ని వైర్మాక్ శ్రీ డాంగే ప్రారంభించుతున్న దృశ్యం

విదేశీయుల (ఫ్రెంచి, పోర్చుగీసు) స్థావరాల సమస్యను పరిష్కరించుకొనేందుకు అవసరమైన కృషి చేయడం జరిగింది

భారతదేశంలోని తమ స్థావరాలను ఫ్రెంచివారు కొన్ని సంవత్సరాల క్రితమే మన దేశానికి అప్పగించేశారు ఇప్పుడు ఈ మార్పిడిని చట్టబద్ధత అంగీకరించే స్థితికి వచ్చాం.

గోవా విలీనీకరణ

పోర్చుగీసువారుమాత్రం తమ స్థావరప్రాంతాలను సాధ్యమయినంత వరకు అట్టిపెట్టుకొని హాయిగా వాడుకోవడానికి ప్రయత్నించారు, ఈ ప్రయత్నానికి ఉత్తర అట్లాంటిక్ సైనిక సంధి రాజ్యాలు సహాయం చేస్తాయని ఆశించాయి కాని, వారి వాటాన్ని పోర్చుగీసు ఆధీనంలో వున్న భారతీయ పౌరుల పిరోధిత పోరాటం, అటుపైన సాగిన మన సైనిక చొరవ బలమైన జోక్యం పూర్తిగా దమ్మునేశాయి

ఈవిధంగా మన దేశంనుండి విదేశీయుల పాలను తొలగించడంలో విజయం, ఆఫ్రికా, తదితర వలస దేశాలకు తమ స్వాతంత్ర్య పోరాటంలో ఎటువంటి అంతర్జాతీయ సహకారం అందిందో మనకుగూడా అటువంటి సహకారమే అందింది

ఇంతవరకు వ్యవహరించాయి దేశంగా పిలవబడివున్న మన దేశాన్ని, పారిశ్రామికంగా అభివృద్ధిచేయడానికి, ఆర్థికరంగంలో కావలసిన ప్రాథమిక కృషికి గూడా ఈ అంతర్జాతీయ శక్తులే సహకారం చేశాయి

సామ్రాజ్యవాద దేశాలతో జరుపుకున్న పని విదేశాల విధానమేగనుక మనము అనుసరించిన పోయినట్లయితే, మన ప్రధానంగా ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడుతున్న ఉక్కు, ఇంజనీరింగ్, రిపాయనికం, మానవపరిశ్రమలు అన్నిటికన్నా ముఖ్యంగా, బ్రిటిష్‌వారి సహాయములో లాగా, మన దేశంలోని వైరుధ్యాలను పెంపొందించుతూ, కొనసాగించే విధంగా ఈనాడు రాజ్యాధికారం వినియోగించబడుచుండేది

"మన దేశ విస్తృతను పెంపొందించుకొనడానికి ఇవి అన్నీ అనుకూలమయిన లక్షణాలు అయినప్పటికీ కూడా, ఎక్కడా నిరాకరించలేని వాస్తవ మేమిటంటే, ఈ మధ్య మన దేశంలో వేర్పాటు ధోరణులు విచ్ఛిన్నకర ధోరణులు తీవ్ర స్థాయిలో అభివృద్ధి చెందాయి. స్వాతంత్ర్య పోరాటంలో మనము సాధించుకున్న అమూల్యమయిన జాతీయైక్యతను భగ్నం చేయాలని ఇవి ప్రయత్నించుతున్నాయి"

హిందూ సమాజం అనాదినుండి, అసమానత్వానికి, సాంఘికంగా అణగద్రొక్కబడిన తనానికి, అలవాలమైన కులతత్వాల వారసత్వాన్ని మన సమాజానికి ఇచ్చింది మన ప్రజలు అంటరానితనం లాంటి దారుణ సంప్రదాయాలను అనుసరించుకూ వచ్చారు మనుష్యుల హృదయాలలో నీచ, ఉచ్చ కులాల భేదభావాన్ని నూరిపోశారు.

కులవిభేద పిశాచి

ఈ సాంఘికదురాచారము జాతిని పరపలిచేయక పోయినట్లయితే, మన ప్రజలు ఒకజాతిగా పరిణమించడం సాధ్యం కాదని, విదేశీ పరిపాలన నుండి విముక్తి పోరాటం సాగించలేమని, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం మనకు నష్టపోయింది

కులమధ్య అసమానత్వ దురాచారానికి వ్యతిరేకంగా పోరాడడం, ప్రజలకు స్వేచ్ఛ - సమానత్వాలు గల ఒక కులరహిత సమాజాన్ని నిర్మించడం ఇవి విదేశ దోపిడీ విధానానికి వ్యతిరేకపోరాటాలకు పూరకాలు చేస్తూనే వున్నాయి.

ఈ అవలక్షణాలన్నీ మన జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో అధిగమించవలసిన అటంకాలుగా పరిగణించి, వాటికి వ్యతిరేకంగా పోరాడవలసి వచ్చింది. మత విస్తృత, ముఖ్యంగా హిందూ ముస్లిం విస్తృత, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ప్రధాన సమస్యగా వుంటూ వచ్చింది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాధించిన ప్రతి విజయం, మత విస్తృతను మరింతగా దృఢపరస్తూ నే వచ్చింది.

పరిగ్గా అదే కారణంవలన సామ్రాజ్యవాదులు మైనారిటీ - మైనారిటీ మతస్తులమధ్య అనైక్యతను, వైరుధ్యాలను పెంపొందించడానికి బాగా కృషి చేశారు. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం అంతిమ దినాలలో ముఖ్యంగా సామ్రాజ్యవాదులు తమ మైనారిటీ వర్గాల రక్షకులను మేమే అన్నట్లు కపట వాటికామాటుతూ, అన్ని కాల మత వైషమ్యాలను రెచ్చగొట్టి ఆఖరుకు భారతదేశం విభజించబడేంత వరకూ లాగొక్కాని పోయారు

కాబట్టి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం మత వైరుధ్యాలకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడవలసి వున్నది.

కులాల అసమానత్వానికి, మతవైరుధ్యాలకు వ్యతిరేకంగా, మన స్వాతంత్ర్యోద్యమం పోరాడవలసి రావడం వల్లనే, కులరహితమయిన లౌకిక రాజ్యపు నినాదం యివ్వబడింది సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో యివ్వబడిన ఈ కులరహిత లౌకిక రాజ్యవాదం మన రాజ్యాంగంలో పొందుపరచబడింది.

స్వాతంత్ర్యం రాకపూర్వం భారతీయ సమాజానికివున్న మూడవ లక్షణమేమంటే, దేశంలో వివిధ ప్రాంతాలు ప్రముఖ్యం కేంద్రప్రభుత్వానికి అన్నిటికీ సమీకరించి సమన్వయం పరచడానికి యివ్వబడింది. ఈ ఫెడరేషన్‌లోని భాగాల భాషలు ఆ భాగాల పరిపాలనా భాషగాను, విద్యాబోధన భాషగాను వుండాలని, అఖిలభారత భాష, రాష్ట్రభాషగా, హిందీవుండి మొత్తం జాతిని ప్రోత్సాహపరిచే విధంగా రూపొందాలని భావించబడింది

కులరాహిత్యం, లౌకికతత్వం, రాష్ట్రాల స్వపరిపాలనాధికారం, వైవిధ్యం ని విస్తృత - ఈ ఆదర్శాలు సామ్రాజ్యవ్యతిరేక పోరాటానికి ప్రాతిపదికలుగా ఏర్పడ్డాయి వాటి ఫలితంగానే బ్రిటిష్‌వారు భారతదేశం మీద తమ రాజ్యాధికారాన్ని వదలి వేసి వెళ్ళిపోయారు

విదేశ పరిపాలనలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మన జాతి అనునాతన అభివృద్ధి పథం లో పయనించడానికి అటంకమైన కొన్ని దుస్సాంప్రదాయాలను విడిచిపెట్టు కొనడం చాలా ముఖ్యమైనదిగా గమనించాలి

కాని స్వాతంత్ర్య పోరాటంలో నిర్మించుకొన్న సత్సాంప్రదాయాలు విడిచిపెట్టే వేయబడుతున్నాయి. స్వాతంత్ర్యానికి పూర్వం కష్టపడి నిర్మించుకున్న విస్తృత బంధాలు నేడు చురుకనేసేయబడుతున్నాయి

నేటి ధోరణులు

కులరహిత సమాజాన్ని నిర్మించడానికి బదులు మనం నేడు మన మధ్య పూర్తిగా కులప్రాతిపదికన సమాజంలో ఆచారం ఉన్నాం కులతత్వ ప్రవృత్తియేరాని రంగాలలోగూడా కులతత్వం, వైషమ్యాలు, విరోధాలు,

(మిగతా 6 వ పేజీలో)

చిత్రజాలం

ఆకాశంలో మనుషులు

ఇది రాసే సమయానికి ఇద్దరు మనుషులు ఆకాశంలో ప్రయాణిస్తున్నారు వారికి కిరువదు భూగోళం గంటన్నర కొకసారి ఒక చుట్టు తిరుగుతున్నది. అదివరలో ఆకాశంలో తిరిగినవాళ్ళు ఒంటరిప్రయాణీకులు, వీళ్ళు జంటప్రయాణీకులు. ఇద్దరూ ఒక వాహనంలో లేకపోయినా ఒకరి వాహనాలు ఒకరికి కనిపించేటంత దగ్గరలో ఉన్నాయి. ఒక సమయంలో వీరి వాహనాల మధ్యల దూరం 60 మైళ్ళేట

వీళ్లు సోవియట్ గగనయాత్రికులు వీరిద్దరూ ఇలా ఆకాశంలో ఒకరివెనక మరొకరు తిరగటం ఎంతఅపూర్వమైన, అద్భుతమైన విషయమో శాస్త్రజ్ఞులకూ, సాంకేతిక పరిజ్ఞానం కలవారికి తెలిసినట్టుగా మనకు తెలీదు ఆకాశంలో ఒక మనిషి వెనకగా ఇంకోమనిషిని ఎంపటానికి రాకెట్ ప్రయోగాలలో అద్భుతమైన "గురి" ఉండాలి ఈ ప్రయోగాలలో రష్యాను అందుకోవటానికి అనేక సంవత్సరాలు పట్టవచ్చునేగ్గి, రష్యాకన్నముందుగా అమెరికనులు చంద్రమండలం మీద దిగే అవకాశాలు లేవనీ అమెరికావారు ఒప్పుకుంటున్నారు. గగనయానాలలో రష్యా ప్రదర్శించిన నైపుణ్యానికీ, అమెరికా ప్రదర్శించిన నైపుణ్యాని కలతేడాలు ఒకంతట పూడేవి కావు

గగారిన్ 108 నిమిషాలపాటూ, టిటోవ్ 25 గంటలు 18 నిమిషాల పాటూ భూమిమట్టూ తిరిగి వచ్చినా చాలా మూసాలకు అమెరికను గగనవీరులు గ్లెన్, కార్పెంటర్‌లు దాదాపు 5 గంటలపాటు గగనయానాలు చేశారు. సోవియట్ గగనవీరులు నేలపై దిగితే, అమెరికనులు సముద్రంలో దిగారు. గ్లెన్ ఆకాశంలో వెళ్ళేముందు, వాతావరణం అనుకూలించి, అతని ప్రయాణం పదిసార్లు వాయిదా పడింది! తిమ వాహనాలలో సౌకర్యం తక్కువనీ, ఆకాశంలో ఉన్న కాలంలో శాస్త్ర పరిశోధనలుచేసే అవకాశాలు చాలా తక్కువనీ కెనడీ టిటోవ్‌తో అన్నాడట సోవియట్ గగన వీరులాగా కాక అమెరికనులు డబ్బుకోసం సాహసం చేస్తున్నారని వారి ఎద్దేవా

ఇంకొక విషయం ఏమిటంటే రష్యా ఇప్పుడు ఆకాశంలో ఉన్న సోవియట్ యాత్రికులు ఆండ్రియన్ గ్రిగోర్యెవిచ్ నికొలాయెవ్, పావెల్ పొపోవిచ్ జంట యాత్రికులు తిరిగిరావటానికి పంపాలంటే కృత్రిమ ఉపగ్రహంతో పనిలేదు, కాని చంద్రుడి మీదికి రాకపోకలు సాగించాలంటే కూడా కాకపోయినా, భూమికి తగినంతదూరాన ఒక కృత్రిమ ఉపగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలి. దాన్ని నిర్మించటానికి భూమిపైనుంచి గగనవైమానికులు జట్లు జట్లుగా ఆకాశంలోకి పోవాలి అందరూ ఒక్క గగన నౌకలో వెళ్ళటం సాధ్యంకాదు. కృత్రిమ ఉపగ్రహ నిర్మాణానికి కావలసిన సామగ్రీ, నిర్మాణం కొనసాగించే మనుషులు అనేక దఫాలుగా వెళ్ళి ఒకచోట చేరాలంటే భూమిమీదనుంచి ఈఅన్నిటికీ పంపేవాళ్ళు కావాలి "గురి" కావాలి అలాటి గురి రష్యాకున్నట్టు ఇప్పుడు రుజువయింది కాబట్టే రష్యావారు అరడజను "వోస్టోక్" నౌకలను పోల్చుగా ఆకాశంలో తిప్పగలరు.

అందుచేత రష్యా ఇప్పుడు చేసిన ప్రయోగం చంద్రుడివద్దకు వెళ్ళటానికే గాక, చంద్రుడి వద్దకు రాకపోకలు జరిపే క్రియలోకూడా ఒక మెట్టని ఒప్పుకుతీరాలి.

ఈ కాలపరిశోధనలలో రష్యాఅమెరికాల మధ్యగల మరొక లేడా చాలా కోపదీయమైంది ఆకాశ యానాలను అమెరికావారు "యుద్ధదృష్టి" లోనే అందవా చేస్తున్నారు. ఈ యుద్ధదృష్టి మారకపోతే వినాశకరంగా పరిణమిస్తున్నది. రాకెట్ ఆయుధాలు

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఏజంట్లు కావలెను

అఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను మనోహరమైన డిజైన్లు, లాభదాయకమైన కమీషను. వ్రాయండి

ELITE CALENDAR Co.,
P B 1927, Madras-1

కర్నూలు వైద్యకళాశాల, కర్నూలు

ప్రకటన

లేబొరేటరీ టెక్నిషియనుల శిక్షణ

1962 అక్టోబరు నుండి ప్రారంభం కానున్న సర్టిఫయిడ్ లేబొరేటరీ టెక్నిషియనుల కోర్సులో ప్రవేశానికి, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఇది రెండు సంవత్సరాల కోర్సు. మొదటి సంవత్సరంలో అభ్యర్థులు లేబొరేటరీ అటెండెన్సు కోర్సులో ఉత్తీర్ణులు కావలసి ఉంటుంది ఉత్తీర్ణులైన అభ్యర్థులు రెండవ సంవత్సరంలో టెక్నిషియనుల కోర్సు శిక్షణ పొందుతారు

విద్యార్హతలు :- యస్. యస్. యల్. సి. లేక ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ మెట్రిక్యులేషనుగాని, దానికి సమానమైన పరీక్షలోగానీ ఉత్తీర్ణులై యుండాలి

వయస్సు : 20 సంవత్సరాలలోపు ఉండాలి ప్రతి అభ్యర్థికి నెలకు రు 25 ల చొప్పున స్టయిఫండు యిస్తారు. కనీసం 5 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పని చేస్తానని, శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రభుత్వంలో పనిచేయడానికి నిండిందే పక్షంలో శిక్షణ కాలంలో యిచ్చిన స్టయిఫండు మొత్తాన్ని వాపసు యిస్తానని ప్రతి అభ్యర్థి కొందు వ్రాసి యివ్వాలి శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు, పరీక్షకులమండలి సర్టిఫికేట్లు యిస్తుంది. ఆంధ్రప్రదేశ్ వైద్య సర్వీసుల డైరక్టరు ఈ మండలిని యేర్పాటు చేస్తారు. ఉద్యోగాల ఖాళీ ఉంటే శిక్షణ పొందిన వారిని ప్రభుత్వ సర్వీసులో లేబొరేటరీ టెక్నిషియనులుగా నియమిస్తారు. వీరి జీతం స్కేలు రూ 100 లతో పాటు యితర అలవెన్సులు కూడా యిస్తారు.

వయస్సు, యితర విద్యార్హతల వివరాలతో కూడిన దరఖాస్తులను క్రింద సంతకందారుకు 1962 సెప్టెంబరు 20 వ తేదీలోపు అందునట్లుగా పంపాలి. యోగ్యతాపత్రాల ప్రతులు పరచిన కాపీలను మాత్రమే దరఖాస్తులతో జతచేయాలి దరఖాస్తు ఫారాలు యీ ఆఫీసులో లభ్యం కావు. దరఖాస్తులు అభ్యర్థుల స్వవిషయంలో ఉండాలి "సర్టిఫయిడు లేబొరేటరీ టెక్నిషియనుల శిక్షణ కోర్సునకై" అని దరఖాస్తుపై వ్రాయాలి కర్నూలులోని వైద్యకళాశాల ప్రిన్సిపాల్ పేర దరఖాస్తులను పంపాలి.

(సం.) ప్రిన్సిపాల్,
కర్నూలు వైద్యకళాశాల, కర్నూలు.

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు

హోమో-ట్రాక్స్ మాల్ట్!

హోమో-ట్రాక్స్ మాల్ట్ శక్తివర్ధకమైన పౌష్టికం ఆరోగ్యవంతమైన ఆకలి మరియు జీర్ణశక్తి కలిగించి, అధికమైన శక్తిని ఇచ్చి మీ ఆరోగ్యమును బాగుచేసి కాపాడుతుంది మరియు మానసిక శక్తికి అవసరమైన పోషకాలను పోగొడుతుంది. హోమో-ట్రాక్స్ మాల్ట్‌లో శక్తివర్ధక అమిన్ ఆమ్లములు కలవు. అవి రక్తకణములను కలుపుతూ మరియు పటుత్వమును ఇస్తాయి కాబట్టి కాలక్రమేణా కలిగివున్న హోమో-ట్రాక్స్ మాల్ట్ మిమ్మల్ని శక్తివంతులుగా తయారుచేస్తుంది



అలెంబిక్ కంపెనీ

సీరియల్

★ చెఱసాల ★

శ్రావణశ్రీ

పూర్వకథ

రాజు నిరుపేద తలిదండ్రుల బిడ్డ. ఉన్నదొక్క ఇంజెక్షను తెమ్మన్నారు. చేతచిల్లిగవ్వలేదు. దారినపోయే ఓంకారయ్య పన్ను కొట్టాడు. పట్టుకోబోతే పలాయన మంత్రం పఠించాడు. ఓంకారయ్య కూతురు లలిత పుణ్యమా అంటూ పట్టుబడకుండా బయటపడ్డాడు. మందులు కావలసిన డబ్బుమాత్రం తీసుకొన్నాడు. ఇగతాదంతా అక్కడే వదలిపెట్టాడు. కిందటూ మీదటులతో ఇంటికొచ్చేసరికి తల్లి చనిపోయి వుంది. దిగులుతో కుంగిపోయాడు. ఇంజెక్షను తిరిగి పాపువాళ్ళకిచ్చివేశాడు. ఆ డబ్బు ఓంకారయ్యకు తెచ్చి ఇచ్చాడు. తల్లి బ్రాసివుంచిన కడసారి ఉత్తరం చూచుకున్నాడు. కిపాసికి తగిన ప్రతిఫలం దొరక్క ఆగర్భ దరిద్రంతో కుమిలిపోతున్న కూలిజనాన్ని కూడదీయాలనుకున్నాడు. రోజుకు మగకూలీకి 2-8 0, ఆడకూలికి 2-0-0 సాధించుకోవాలని రాజు కూలీలను సమీకరించాడు. కూలీల కోర్కెలపైనా, రాజుపైనా లలితకు సానుభూతివుంది. ఆ కూలిస్తానని ఓంకారయ్య మాటచెప్పి పని అయినతర్వాత ఎదురుతిరిగాడు.

6

"బాబో, అంతా మోసం చేశాడు వాయాలు" రాజా, రాందాసూ యింటి వసారాలో కూర్చుని మాట్లాడుకొంటూండగా ఏసోబు గొడవ చేసుకొంటూ వచ్చిపడ్డాడు.

ఇద్దరూ తిరిగిచూసారు. సంభాషణలాపి అతని వేపు తిరిగారు.

"ఏం జరిగింది ఏసోబు?" అన్నాడు రాజు.

"అవాయాలు, పద్దాలుగణాలు, ముప్పావలా కాణీకే యిచ్చేడుకూలి."

"ఏమిటి?" ఇద్దరూ తెల్లమొగం వేశారు.

"ముప్పావలా కొప్పకుండావుంటా ఏసోబు?" అన్నాడు రాందాసు.

"యాంటెయిరు రాందాసు, ఆరిని ఎంత బతిమాలినా వొప్పుకోంది — ఖర్చే రెండూ, రెండున్నర యిస్యాసన్నాడే! యింకేంజెయ్యను ఆర్జీ గొడవెడితే, అదిమాడా యిత్యడేమో పని అంత వోరికే తెచ్చా—"

"అర్థంచేసినట్టుంది. పుల్లిగాడు కనిపించలా? అడిగాడు రాజు ఉత్సాహంగా.

"అగడ్డా ఆసన్నానీనాయ మూట్టాడండే!" రాజుకు శిరాలెత్తిపోయింది ఇంచుమించు రాందాసుకూడా అలాగే వుంది. మండు టెండలో నురగలు కక్కుతూ శ్రమ చేశారు. క్షణం 'అలసట' వెంటనే ఎత్తివేట్టి దిండుకుండా 'గడ్డ' మోశారు. రెక్కలు, పోరున్నా రెక్కచేయక పనుగుపోతూ కూలిని ఛేదించి చెమటలు చిందించారు. కానీ ఫలితం?

"ఏసోబు! చాలా కక్కుర్తిపని జేశావోయ్ మీకాస్తానికి తగ్గట్టు ఫలం లేకపోయాడు - అది మట్టుకు యేం జేసుకొంటాడు."

"ఎప్పుడేం చెయ్యిమంటారు చెప్పండి"

"ఏం, ఆ దద్దిటివ్వు" ఏసోబు కిమ్మనకుండా ఆ డబ్బంతా రాజు చేతి కిచ్చివేశాడు ఇక ఆలస్యం చెయ్యక రాందాసునూ, ఏసోబునుకూడా తీసుకొని ఓంకారయ్య గారింటికి బయలుదేరారు. వారిలో మొన్న పని చేసిన కూలీలందరూ కలసి, ఒక్కుమ్మడిగా ఓంకారయ్యగారింటి ఆవరణలో ప్రవేశించారు ఈ చోద్యం చూడానికి వచ్చిన వాళ్ళతో పాటు ఆవరణ కిటకిట లాడిపోయింది.

ఈ మహా జనాంగాన్ని చూచి మేడ క్రింది వరండాలో పుల్లిగాడితో మంతనాలు జరుపుతున్న ఓంకారయ్య అదిరి చెదిరి నిశ్చేష్టుడుగా నిలబడిపోయాడు.

"ఏమిటి మీరంతా యిలా దండెత్తి వచ్చారు?" అంటూ ఎలాగో మాట పెకలించాడు

"ఏమిటా? మీరు చేసిన అన్యాయాన్ని, మోసాన్ని ఖండించడానికొచ్చాం—"అంటూ అందరికీ నట్టి ముందు నిలబడివున్న రాజు గట్టిగా మాట్లాడాడు ఓంకారయ్యకు కారణం అర్థమైనా కాకపోయినా రాజు గొంతు విని బెదిరిపోకుండా ఆపాదమస్తకం ఆవేశంతో పూగిపోతున్నాడు—

"ఏమిటా మోసం, అన్యాయం?"

"రెండూ, రెండున్నర యిస్తామని పని చేయించుకొని, యిప్పుడేమో కేవలం ముప్పావలా, పద్నాలుగణాలా మా ముఖాన కొట్టేవు? - దీన్నేమంటారు అన్యాయం అంటారా? మోసమంటారా?"

"ఏదీ కాదంటారు. నేను మిమ్మల్ని ముప్పావలా, పద్నాలుగణాల రేటుకే గా పిలవమని చెప్పింది-"

"అబద్ధం. పుల్లిగాడొచ్చి ఏమన్నాడో అడగండి-రెండూ, రెండున్నర యిస్తేనే వొస్తామంటే వెంట పడి మిమ్మల్ని కుక్కొచ్చి-అంతకివ్వడానికి మీ చేలో పని మొదలు పెట్టమంటే నే మీ చేలో అడుగుపెట్టాం. ఏం రా పుల్లి?" అని కళ్ళెర్రజేసి వాడివేపు తిరిగాడు రాజు. వాడు నంగినంగి ఎటూ మాట్లాడకుండా ఉండిపోయాడు.

"బొల్లె. కాదెందుకు మాట్లాడతాడు? దొరికిపోతే వాడికి బొరాడా? అంటూండగా ఓంకారయ్య మధ్యలోనే అందుకొన్నాడు "అక్కడే పొరబడుతున్నావ్ రాజు నేను ముప్పావలా పద్నాలుగణాలకు మాట్లాడి రమ్మంటే వెళ్ళి అంతకు పొమ్మనలేకనీ, రెండూ రెండున్నర యిస్తేనే చేస్తామన్నారనీ, తిరిగొచ్చి నాకు చెప్పితే "అంతకే" రమ్మన్నాను. "అంతకే" అంటే నా వుద్దేశం ఆ ముప్పావలా పద్నాలుగణాలే గానీ, మీరడిగిన రెండూ రెండున్నరని అర్థం కాదు - వాడర్థం చేసుకోవడం పరిశేష మీకిట్లా చెప్తుంటాడు"

అందరూ వుడికిపోయారు 'అంతకే' అన్న మాటలో ఎంతమోసాన్ని దాచిపెట్టాడో తెలుసుకొని పూగిపలాడిపోయారు. వందలు చేయి దిండాడానికి మోపకూలు ఎంతటి కులు పడ్డారు కాలు చేయిలలో దీన్నిబట్టి తేలుపడింది

"అంతకే అన్న మీ మాటమర్మాన్ని పూర్తిగా ముంచేసింది-కాజాల్లేకపోవడం చేసుకొన్నా మనిషికి పరాపరికి రూపాయిన్నర తక్కువకాకుండా పడేదే! అట్లాంటిది మీరు స్పష్టంగా చెప్పివున్నట్లయితే ఆ ముప్పావలా పద్నాలుగణాలకు మోపకూలు ఎంతటి కులు పడ్డారో వాళ్ళనూ?"

"ఎవరికి తెలుసు? వచ్చినా రాకపోయినా అంతకు మించి యిచ్చేది లేదు"

"ఇదిరా? ఒక్కసారి ఈతుద్వాదితి హృదయాలను పరీక్షించండి — వాళ్ళ ఆకారాలు ఎలా గున్నాయో మీకాండ్లతో స్పష్టంగా చూడండి— కండలు వుడికిపుష్కించిన కరీరాలపై జారెడు గుడ్డలేక పటపటలాడుతూ, చెమ్మకంటిన పొట్టను పట్టుకొని ఆకలి అలమటిస్తున్న ఆ అస్థిపంజరాలను తిలకించండి - ఆ తర్వాత మిమ్మల్ని పరీక్షించుకోండి - ఇద్దరూ మానవులే- ఇద్దరిలో కనిపిస్తున్న తారతమ్యాన్ని ఒక్కసారి చెప్పండి - ఒకరలా ఒకరిగా వుండడానికి భేదాన్ని వివరించండి-"

"అవుయింక నీ ఉపోద్ఘాతం అరంతా మాకు బాగా తెలుసు -"

"బాగానే తెలుసు వాళ్ళకిస్తాన్న శక్తిని దోచుకొని మేడలూ, మిద్దెలూ కట్టిన సంతి బాగానే తెలుసు ఓంకారయ్యగారూ! మేమంత సువాయాసంగా వెళ్ళిపోడానికొచ్చాడు యిక్కడికొచ్చింది— మా కూలి మా కిచ్చేవరకూ కదిలేది లేదు —"

"సరే అంత యివ్వడాని మొండికేసే వాళ్ళతో మేం పోటీ పడ్డం మూడే బుద్ధితక్కువ ఇగో మీరిచ్చిన యీ మొత్తాన్నికూడా తీసుకోండి" అంటూ అమాంతంగా ఓంకారయ్య మీదికి, తన చేతిలోవున్న డబ్బును విసరాడు రాజు. పాతాళగా మేడమీదనుంచి ఎవరో స్త్రీ రాజు నుద్దేశించి పిలిచిన్లయింది. అదను అటు తలెత్తేముందే పెట్టుదిగి లలిత రాకేశచ్చింది. రాజు విసరగా చెల్లాచెదరై పడివున్న రూపాయల కాగితాలన్నీ హడావిడిగా ఏరుతూ వుంటే, తండ్రి గద్దించి, తీయబోతున్నాడు.

"వద్దు నాన్నా! వాళ్ళడిగిందివ్వడానికేం? వాడు కష్టపడి చేసినప్పుడు మన స్థోమతకుబట్టి రెండు కాదు మూడిచ్చినా ఫర్వాలేదు వాళ్లు బాగుంటేనే మనబాగని తిలచాలి-"అంటూ అన్నీ ఏరి చేత్తో పట్టుకొని నిలబడింది

"లలితా! నిన్నుపరీక్షకిపెట్టగ్రమ్మన్నారు? కెళ్లు లోనికి-"అంటూ చెయ్యి పట్టుకొని విదిలించాడు - ఆమె ఆ విసురు నాపుకోనలేక అంతదూరం వెళ్ళి పడబోతుంటే తల్లి ఆ ప్రక్కన నిలిచింది పడకుండా పట్టుకొంది

"ఎవరిమీద కోపమో కూసుమీద మీ పుకొంటారు తుంటండి!" అంటూ మండిపడింది. రాజును చూచేసరికి అది మరీ ఎక్కువైంది.

"చాల్లే నోరుమూసి లోనికెళ్ళండి!"

"మేమూ వెళ్తున్నాం కానీ ఒకటి గుర్తుంచుకోండి - మా కిచ్చిన మాటేనాటికైనా వడ్డీతోసహా వసూలుచేస్తాం ఆడిగి మడిగివున్న మా శక్తిని బట్టుకుని ప్రపంచాన్ని తారుమారు చేస్తాం గుర్తుంచుకోండి!" అంటూ రాజు వస్తున్న వెనక్కి తిరిగాడు తమ తట్టు పలికిన లలితను కళ్ళారా ఒక్కసారి చూద్దామనుకొన్నాడు గానీ, యీ గందరగోళంలో అవకాశం చిక్కకపోయింది వాళ్లందరికీ వెనక్కి మళ్ళి చుకొని వెళ్లమంటూ ఆవరణ దాటిపోసాగాడు

7

అన్నిటికీ కోటయ్య తాతా పోకెక్కాలా నలిగి పోతున్నాడు అంతరినీ అలా తన వుసుకోలుపు కున్నా దని ఓంకారయ్య ధూంధాలు చేస్తున్నాడు తన కిచ్చి లేతం కూడా కత్తిరిస్తున్నాడు ఇవంతా ఎవరు భరించగలరు? ఆజేమనంటే యీ క్షణంలోనే వెళ్ళిపోమ్మంటున్నాడు వెళ్ళాలడు. కాని, వెళ్తే వెనక చేసేందానికి స్వస్తి వాచకం చెప్పి మరీ కదలాలి కింద మీద గుడ్డేసి చెక్కుమని లాగే కంటే నెమ్మదిగా లాక్కోడమే మంచిదని, ఎన్ని అంటున్నా మాట్లాడకుండా వుంటున్నాడు

అలావుంటున్నా తన్నేపని చెయ్యనివ్వడంలేదు పొలిగాడు పుల్లిగాడు పేకాడి తిరిగినట్టుంటే తలిదండ్రుల వద్దనుండి గొడ్డూ - గోదా, కిట్టూపాలు చూచుకొంటూంటాడు ఆఖరికి పాచి పని, అంట్లు, నీళ్ళు మోసుకోవడం వాడు తిను అంట్లు తోముకుండటం చూచి లలిత జాలిపడి తన్నా పనినుండి తొలగించి ఆమె పురమాయించు కొనేది. ఇప్పుడైతే యిదేమీ లేకుండా గోర్లు గిల్లుకొంటూ వుండవలసి వచ్చింది. తన స్థానమేమో, మరింకెవరి స్థానమేమో తెలియదు గాని అంట్లపని, పాచిపని నిర్వర్తించడానికి పుల్లిగాడి ద్వారా 'ఉమ్మపుత్రు' అనేదాన్ని పెట్టుకొన్నాడోంకారయ్య అందుకు తగినట్టు పంతిట్టిక్కరంగానే వుంది ఏదో రూపేణా మరో కార్యక్రమానికి పోషింపబడటానికి తన మనస్సున్ని విధాలా వొందపడిందిగానీ, పెండ్లి పెటాకు లన్నవి మనుష్యులోవున్న యీ యింటి పిల్లని యింట్లో నికి పెళ్ళకోడం తన కంటే యిదిగానే వుంది అనిడొచ్చి చేరి, ఓంకారయ్యను కొట్టిగా యింట్లోకే అడుగెట్టనీ కూడం లేదు

తా యిబ్బందులన్నీ చెప్పుకొందామంటే ఎవరు వింటారు? కానీ తనకో విశ్వాసముంది. లలితమ్మ తనేదిచెప్పినా సావధానంగావిని తగినసలహాలివ్వడమే గాక సాధ్యమైనంత సహాయపడుతుంది.

కోటయ్య గొడ్లముందు కాల్లుఎండు పరకలిదిల్చి మేత పైభాగంలో నిలబడి దిక్కులు చూస్తున్న లలిత దగ్గరకొచ్చాడు.

"ఏమిటికోటయ్యా! గొడ్డుసాలాలో నిలబట్టుకొని కూసున్నావ్ ఒకటి రెండుసార్లు పిలవాని బిలబడలేదా!"

"కాదమ్మా" అంటూ కోటయ్య కినముఖాన్ని ఆమెవేపుకు తిప్పాడు ఆమె దుఃఖితురాలైంది మున్నెన్నడూ లేని విషాద ఛాయలు ఆమని ముఖమంతటినీ ప్రకటించుకొని వున్నాయి.

"కోటయ్యా, ఏమిటలాగున్నావ్ ఏం జరిగింది?" ఆత్రుతతో అడిగింది.

"యాం చెప్పమ్మ - కోరి యింటో ఏ పనీ చెయ్యకుండా వూరికే ఎగ్గాసుండను? మేసన్నా కేద్దామని కెళ్తే మీ నాకుమారుగారు పూకోరయ్యో" - ఎటూ పాలుపోక కోటయ్య కిండ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి అనుకోకుండానే రెండు కన్నీటి చుక్కలు చెక్కిళ్ళమీదుగా జారిపోయాయి అయినా లలిత విస్మయం వ్యక్తపర్చలేక మౌనంగా నిల్చింది.

"అందుకని వెళ్ళిపోదామనుకొంటున్నాన్నా కోటయ్యా! పిచ్చితనం! నీతో పని చేయించుకోకపోవడమంటే అలా తన వుసుకోలుపు కున్నా దనిపించి తిరిగి పొయ్యి ముందు కెళ్ళి "వూదుతూ కొట్టం కటుకొని వుస్" అని వూదటం మొదలెట్టాడు.

"ఏనా యిష్టమేం ముంచుకు పోయింది లేదులే! మీరు తొలంటి" అంటూ ఎంతో సహజత్రమ్ము దాని లాగే వెళ్ళి అరనిచేతిలోని కొటం తీసుకొచ్చి అరకు ప్రక్కకు తొలకుండా పొగ వూదుతుంది బర్లగా పొయ్యి మంట రాజుకుంటుంది ఇంకా అదిన బలవంతానైనా అక్కడే తిష్టవేసేట్టు వున్నదని మెల్లిగా లేచి ఒక్కడికు వస్తుకొన్నాడు రాజు

"చాలా అగ్గిపుకుకున్నావు" అంది లలిత. రాజు ఆమె అన్నది వినట్టు "పనియిరొచ్చాలియిటి తాతా?" అని అడిగాడు

"అమ్మాయిగారు నీతో మాట్లాడాని నిన్నటంట పెట్టుకొన్నారు మాట్లాడుకోండి! కేకలు ఎలాలుంటాయి" అంటూ పిలుపుకొచ్చి నిలబడ్డాడు కోటయ్య

రాజు కిటూ పాలుపోక, ఆమెకేమని పలుకరించేదీ తెలీక అక్కడక్కడే కాలు గాలిన పిల్లిలా తిరుగుతున్నాడు

"మీరు వాలా తప్పుగని దీస్తున్నారు రాజా! ఓపంట మనిషిని పెట్టో లేదుగా!"

"పని చేయించుకో వప్పుడు తీరికెలేకా ఇత్తానమ్మా యిచ్చినా వాకు త్పపి ఉండొద్దూ-"

"ఉన్నా వుండకపోయినా నీతీరం నీకు రావడం ఖరాయే. అంతమట్టుకు నేను మాయకుంటాను."

కోటయ్య వెళ్ళిపోదామని వెనక్కి తిరిగాడు. లలిత పిలిచింది.

"ఏటమ్మగోరు" అంటూ కోటయ్య యిటు తిరిగాడు.

ఆమె మాట్లాడలేదు. ఏదో మాట్లాడాలనుకుంటుందో గాని సంకోచపడిపోతుంది ఇంతలో వున్నట్టుండి మర్మం విడిచి చెప్పడానికి పిగ్గు పడుతున్న దానిలా ఆమె పెదాలు వణుకుతున్నాయి చెక్కిళ్లు, ఏదో బలవత్పర్చని పిగ్గూ, విడియం, భయంతో ఎర్రబడ్డాయి. కొపటిపై అక్కడక్కడ స్వేద బిందువులు పొటమరించాయి.

"కోటయ్యా, నాకోసిన్న పనిచేసి పెట్టగలవూ?" వుగ్గపట్టి వుంచిన గొంతుతెలాగో విప్పింది

"కేపాను కెళ్తండమ్మా .." మరీ నో రాలేదు. ఈ చెప్పదల్చుకొన్న దానికంటే క్రితం చాలట్లో వున్న కోటయ్యను రెండు మూడుసార్లు పిలిచింది. "రాజుతో ఏసారి మాట్లాడాలనుంది. మరి వాళ్ళింటికి తీసుకెళ్ళగలవా?" ధైర్యంగా చెప్పి అంతిలోనే పిగ్గుతో కుంచుకుపోయింది. ఆమె అడిగిన దానికి కోటయ్య కొంచెం నివ్వెరపాటు చెందినా మొత్తం మీద కోర్కెను తీర్చడానికే తలిపడ్డాడు

"అట్టా కేనమ్మ, బయలుదేరండి-" లలిత క్షణంలో వెళ్ళి తుప్పాలై వచ్చింది తానింతవరకు యిల్లు విడిచి బైటకెళ్ళి ఎరుగదు. అట్లాంటిప్పుడు ఎలా బయలు దేరాలన్న సంశయ పడింది. అమ్మకు చెబితే వెళ్ళనివ్వదు. నాన్నకు చెప్పాలన్నా తనతో అంతగా మాట్లాడ్డం లేదు. ఒక వేళ తను పిక్తూంటే కలిపించుకొని అడుగుకొడితే మౌనమునుకోడానికి యింట్లోకూడాలేదు

లలిత కోటయ్యతోపాటు బయలు దేరింది. తీరా మేడమెట్లుగిరి క్రిందకొచ్చేసరికి పనివాళ్లు లదుగువుమ్మ ఎదురై "ఎక్కడకండీ అమ్మగోరు" అంది.

నీకెందుకే" అని కసిరింది లలిత

"అమ్మగోరు తాతానికి రమ్మంటోంది-"

"ఇప్పు డొద్దని చెప్పా" ఇంకా మూరాడకు అని లోనికి వెళ్ళిపోయింది

లలిత, కోటయ్యా రాజుగారింటికొచారు. అప్పుడే పొద్దుకూకుతూ కూకుతూవుంది. రాజు యింటిదగ్గర వుండి, పంట కేసుకొంటున్నాడు వంటిని చొక్కాఅయితే లేకుండా మెడలో తుండుమట్టుకొని ఒళ్ళంతా చెమటలు కక్కుతుండగా, పూదినా పొయ్యి మండక కళ్ళింపడా 'పొగ' కొట్టుకొంటూంటే పుక్కిరి బిక్కిరై పోతున్నాడు. కళ్ళకుచూచి కలకా దగ్గేంపాదవున్న లుంగీ చుట్టుకొని, చిరుసోపా, పర్చి లలితను కూర్చో మన్నట్లు కనుసంజ్ఞ చేసి "ఏంతాతా! వేళగానివేళలో వచ్చారు" అంటూ కోటయ్యను పలకరించి మేడ పైభాగంలో నిలబడి దిక్కులు చూస్తున్న లలిత దగ్గరకొచ్చ